# గ్లాడియోలస్

గ్లాడియోలస్ పూలను కట్‌ఫ్లవర్‌గా, అందమైన పూగుచ్ఛాలు తయారుచేయడంలో వుపయోగిస్తారు. దీనికి సమశీతోష్ణ వాతావరణం అనుకూలం.

**నేలలు :** తేలికపాటి నేలలు అనుకూలం. కనీసం 30 సెం.మీ.లోతుగల ఒండ్రు నేలలు. ఉదజని సూచిక 5.5-6.5 మధ్యగల ఎక్కువ సేంద్రీయ పదార్థం గల గుల్లబారిన భూముల్లో పూలు అధికంగా వస్తాయి.

**రకాలు :** ఎల్లోఫ్రిల్, సదాబహార్, ఆల్‌డ్రియాస్, సిల్వియ, అరుణ్, కాజల్ వంటి వివిధ రంగుల పూల రకాలను వేయవచ్చు.

**ప్రవర్ధనం :** దుంపల(కార్మ్) ద్వారా ప్రవర్ధనం చేస్తారు. దుంపలను తవ్వి తీసిన మూడు నెలల వరకు నిద్రావస్థ వుంటుంది. 4 సెం.మీ. వ్యాసం గల దుంపలని నాటుకొన్నట్లైతే పెద్ద పూల కాడలు వస్తాయి. దుంపలు చిన్నగా వున్నట్లైతే పూలకాడలు చిన్నగా వుంటాయి. ఇంకా చిన్నగా వున్నట్లైతే పూల కాడలు ఏర్పడవు.

**నాటటం :** జూన్ నుండి డిసెంబరు వరకు నాటుకోవచ్చు. నాటటానికి ముందు దుంపలపై వుండే గోధుమ రంగు పొలుసులను తొలగించడం గడ్డలని లీటరు నీటికి 2గ్రా.ల కాప్టాన్ కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలుంచి నాటుకోవాలి. పూల సరఫరా కాలాన్ని పెంచటానికి ప్రతి 15 రోజుల నుండి నెల రోజుల వ్యవధిలో దుంపలను నాటుకోవడం వలన మంచి మార్కెట్‌ను పొందవచ్చు.

**నాటేదూరం:** దుంపలను 30×20 సెం.మీ. దూరంలో ఎకరానికి షుమారు 55 నుంచి 60 వేల దుంపలను నాటుకోవాలి.

**ఎరువులు :** ఎకరాకు 10ట. పశువుల ఎరువుతోపాటు 120-140 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం, 80 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేయాలి.

**నీటియాజమాన్యం :** వాతావరణ, భూమి పరిస్థితులననుసరించి 7-10 రోజుల వ్యవధితో నీటి తుడులు యివ్వాలి. పూల కడలు ఏర్పడే సమయంలో నీటి ఎద్దడి వుండకూడదు.

**అంతరకృషి :** మొక్కలు పడిపోకుండ మట్టిన ఎగదోయాలి. పూత సమయంలో ఊతమివ్వాలి.

**కత్తిరించటం :** పూల కాడ మొదటి పుష్పపు రంగు కనబడిన వెంటనే పూల కాడను నాలుగో ఆకు వరకు కత్తిరించి వెంటనే కత్తిరించిన కాడ మొదలు నీటిలో వుంచాలి.

**దిగుబడి :** ఎకరాకు 36,000 నుండి 40,000 పూల కాడలను పొందవచ్చు.

**సస్యరక్షణ**

**ఫ్యుజేరియమ్ రాట్ :** దీనివల్ల ఆకులు వంకర తిరిగి, విల్లులా వంగి, కురచబడి, పసుపు రంగుకు మారి ఎండిపోవుతాయి. అంతేకాకుండా నిలువచేసినపుడు పొలంలో దుంపలు కుళ్ళిపోవటం జరుగుతుంది. నివారణకు నాటేముందు పొలుసులు తీసిన దుంపలను కాప్టాన్ 2గ్రా. లీటరు నీటికి కలిపిన ద్రావణంలో దాదాపు 25-30 ని॥ ముంచి తీసి నాటుకోవాలి.

**ఆకుముడత(త్రిప్స్) :** ఇవి పుష్పాలను పుష్పరక్షోపత్రాలను ఆశిస్తాయి. దీని మూలంగా తెల్లటిచార లేర్పడతాయి. దీని నివారణకు లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.5 మి.లీ. లేదా మలాథియాన్ 2 మి.లీ. లేదా డైమిథోయేట్ 2మి.లీ. కలిపి పిచికారి చేసి నివారించుకోవచ్చు.